


JAI BHARAT
JAI KCR
JAI BRS
భారత రాష్ట్ర సమితి
చరిత గుండెలపై
చెరగని గులాబీ సంతకం
పాతికేళ్ల గులాబీ జెండా ప్రస్థానం
విరామమెరుగని పార్టీ ప్రయాణం
14 ఏండ్ల పోరాట ఫలితం స్వరాష్ట్రం
10 ఏండ్ల కేసీఆర్ పాలన స్వర్ణ యుగం..
అమరవీరుల ఆశయాల ప్రతీకై..
తెలంగాణ ఆత్మగౌరవ చైతన్య గీతికై..
పరాయిపాలనలో అలుముకున్న చీకట్లలో ఆశా కిరణమై..
జలదృశ్యంలో జనం గుండె చప్పుడై...
దగాపడిన తెలంగాణ దండు నేనంటూ..
ఏప్రిల్ 27, 2001 న కేసీఆర్ చేతిలో
పురుడు పోసుకున్న టీఆర్ఎస్
అరవై ఏండ్ల అణిచివేత పై అగ్గిని రాజేసి..
పల్లె పల్లెనా అస్తిత్వం బావుటలు ఎగరేసి..
తెలంగాణ వాదాన్ని విశ్వవ్యాప్తంగా వినిపించి..
జాతి ప్రజలను జాగృతం చేసిన అపర చాణిక్యుడు కేసీఆర్
నిర్బంధాలను తట్టుకొని, అవమానాలను ఓర్చుకుని,
ముళ్ళ కంచెలను తెంచుకొని
కత్తుల వంతెనను చిత్తు చేసిన కారణజన్ముడు
గమ్యాన్ని ముద్దాడిన చరితార్థుడు.. కేసీఆర్
చలో వరంగల్
తేదీ: ఏప్రిల్ 27, వేదిక: ఎల్కతుర్తి, హనుమకొండ
బీఆర్ఎస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులకు
రజతోత్సవ శుభాకాంక్షలు
25 BRS
రజతోత్సవం
వద్దిరాజు రవిచంద్ర ఎం.పి (రాజ్యసభ)



కేరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 27 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## గులాబి జెండా సాక్షిగా

# రాబోవు రోజులు బీఆర్ఎస్‌వే

సరిగ్గా 2001 ఏప్రిల్ 27న ప్రారంభమైన టీఆర్ఎస్ ప్రస్థానం కాలక్రమేణా బీఆర్ఎస్‌గా అవతరించింది. నాడు సమైక్య రాష్ట్రంలో దారుణమైన వివక్ష, విద్రోహాలతో అణగారిపోయిన తెలంగాణ జాతిని మేల్కొలుపుతూ ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వాన 2001 ఏప్రిల్ 27 న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. ఆ రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం ప్రకంపనలు రేపిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఎందుకంటే నాడు కేసీఆర్ చేతిలోని గులాబీ జెండా అతికొద్ది రోజుల్లోనే యావత్ తెలంగాణలోని కోట్ల మందిని ఏకం చేసింది. అప్పటి వరకూ కమ్ముకున్న చీకట్లను తొలగించే చిరుదీపంలా యావత్ తెలంగాణకు వెలుగులు పంచిన వీరోచిత చరిత్ర గులాబీ జెండాది. అందుకే టీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండా పండుగరోజున గులాబి జెండా గురించి, జెండా పౌరుషాన్ని, సాధించిన విజయాలను, గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక్కడిగా కేసీఆర్ చేతిలోని గులాబి జెండా యావత్ తెలంగాణ ప్రజలకు సమ్మక్క, సారక్కల పౌరుషమై ముందుకు కదిలించింది. అమరవీరుల ఆశయాలకు ప్రతిరూపమై మన కండ్ల ముందు సాక్షాత్కరిస్తోంది. 1969 పోరాటం వైఫల్యం వల్ల తెలంగాణ ప్రజలలో రాజకీయ నాయకత్వంపై అవిశ్వాసం చోటు చేసుకున్నది. పదవుల కోసం తెలంగాణ డిమాండును తాకట్టు పెడతారనే అభిప్రాయం బలపడిపోయింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ రథసారథి కె.చంద్రశేఖర్ రావు గారు తమ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీ నామా చేయటంతోపాటు శాసన సభ్యత్వానికి సైతం రాజీనామా చేయడం ద్వారా నూతన విశ్వాసాన్ని ప్రజల్లో పాదు కొల్పారు. తొలి అడుగులోనే కరీంనగర్ లో జరిపిన సింహగర్జన సభ విజయవంతమై తెలంగాణ రాష్ట్ర డిమాండ్ కు ప్రజల్లో ఉన్న మద్దతును చాటిచెప్పింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి విశేష మైన ఫలితాలను సాధించడంతో పార్టీ రాజకీయంగా బలపడడానికి బాటలు పడ్డాయి. 23 ఏళ్ళ ఉజ్వల ప్రస్థానంలో తెలంగాణ రాష్ట్ర సమితి చారిత్రాత్మకమైన విజయాలను సాధించింది. పరిపాలన సందర్భంలో నూతన ఆవిష్కరణలెన్నో చేసింది. భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్ర సమితి విజయ ప్రస్థానం ఒక అపూర్వ అధ్యాయంగా నిలిచిపోతుంది. 14 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో వీరోచిత పోరాటం కొనసాగింది. స్వరాష్ట్రం సాధించుకునే ందుకు గాను అనతికాలంలో జాతీయస్థాయికి తెలంగాణా డిమాండ్ అహింసాయుతంగా, శాంతియుత పంథాలో ఉద్యమించిన తెలంగాణ రాష్ట్ర సమితి ఎన్నికల ప్రక్రియను సైతం పోరాట రూపంగా మలుచుకున్నది. 2004లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల ఒప్పందం చేసుకున్న టీఆర్ఎస్.. ఆనాడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన యుపిఎ కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని చేర్పించగలిగింది. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంలోనూ ఈ విషయాన్ని పలికించింది. అనతికాలంలోనే ఈ అద్భుతమైన విజయాన్ని టీఆర్ఎస్ సాధించింది. దేశంలోని 32 పార్టీలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒప్పించి లేఖలు రాయించింది. ఈ కృషి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలకమైన మలుపు. ఆనాటి యుపిఎ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో అనుసరిస్తున్న సాచివేత ధోరణిని నిరసిస్తూ, కెసిఆర్ గారు తమ కేంద్ర మంత్రి పదవికి, పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసి కరీంనగర్ ఉప ఎన్నికను సృష్టించారు. ఈ ఎన్నికలో 2 లక్షల 50 వేల మెజార్టీతో కెసిఆర్ గారు విజయం సాధించడం ఉద్యమానికి కొత్త ఊపుని చ్చింది. అనేకమార్లు పదవీ త్యాగాలు చేసిన టీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎన్నికల ద్వారా ప్రజల నిర్ణయాన్ని ప్రకటింపచేసినా, నాటి కేంద్ర ప్రభుత్వం ఉపేక్ష ధోరణినే అవలంబించింది. కేంద్రం వైఖరితో విసిగిపోయిన కెసిఆర్ గారు తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో.. అని భీషణ ప్రతిజ్ఞ చేస్తూ 29 నవంబర్ 2009న చారిత్రాత్మక నిరాహార దీక్షను ప్రారంభించారు. చావు నోట్లో తలపెట్టి కెసిఆర్ గారు చేస్తున్న దీక్ష రాష్ట్రాన్ని అట్టుడికింప చేసింది. దీక్షకు మద్దతుగా యావత్ తెలంగాణ ప్రజానీకం ఉవ్వెత్తున ఎగిసిపడిరది. ప్రజలు



రోడ్ల మీదకు వచ్చారు. యూనివర్సిటీలు యుద్ధ మైదానాల్కెనాయి. విద్యార్థులు బలిదానాలకు పాల్పడ్డారు. ఉద్యో గులు, కార్మికులు, కర్షకులు అందరూ సంఘీభావంగా ఎక్కడికక్కడ ఆందోళనలు చేపట్టారు. కెసిఆర్ గారి దీక్షా బలం చూసి ఢల్లీ పీఠం గడగడ వణికింది. 2009 డిసెంబర్ 9నాడు ఆనాటి కేంద్ర హెూం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్ల ప్రకటించడం టీఆర్ఎస్ పార్టీ సాధించిన మహెూన్నత విజయం.

ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ఏర్పా టుకు ముందుకు కదిలింది. సమైక్య పాలకులు పన్నిన అన్నిరకాల కుట్రలను ఛేదిస్తూ కెసిఆర్ గారు చూపించిన వ్యూహ చతురత ఫలితంగా పార్లమెంటులో తెలంగాణ బిల్లు పాసయింది. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సాకరమైంది. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం అవతరించింది. ఉద్యమ సారథిగా కెసిఆర్ గారు ప్రదర్శించిన పోరాట పటి మను, వ్యూహ చతురతను యావత్ ప్రపంచం కొనియాడిరది. ఆ తరువాత 2018లోనూ జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లోనూ కేసీఆర్‌ను ప్రజలు దీవించి బంగారు తెలంగాణ నిర్మాణానికి మార్గం చూపారు. పదేండ్లలో వందేండ్ల అభివృద్ధిని చేసి చూపిన కేసీఆర్ ప్రపంచ అవనికపై తెలంగాణ కీర్తిని రెపరెపలాడిరచారు. ఇటీవల జరిగిన 2023 శాసనసభ ఎన్నికల్లో మోసపు వాగ్దానాలతో పద్నాలుగు నెలల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసింది. ఆరు గ్యారెంటీలతో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను ఏమార్చింది.. పద్నాలుగు నెలల్లోనే తెలంగాణను నాశనం చేసింది. 420 హామీలు నెరవేరుస్తానని మాటతప్పిన కాంగ్రెస్‌కు అతికొద్ది నెలల్లోనే ప్రజలనుండి తిరుగుబాటు ఎదురౌతోంది. రాష్ట్రంలోని ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ లక్షల వివాహాలు జరిగాయని లక్షల తులాల బంగారం ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం బకాయి పడిరది. రైతుబంధుపై నోరు మెదపని కాంగ్రెస్ ఐదెకరాల్లోపే రైతుబంధు ఇస్తామని చెపుతోంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 15, 16 వేల కోట్ల నిధులు రైతుబంధుకు కేటాయించి రైతులకు భరోసా నిచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెండు దఫాలుగా రూ.30వేల కోట్ల రుణమాఫీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ నేతలు తాము అధికారంలోకి వస్తే డిసెంబర్9న ఒకొక్క రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ ఆ హామీని కేవలం 40శాతమే పూర్తిచేసి మోసం చేసింది. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసింది. ప్రధానంగా ప్రతీ మహిళకు రూ.2,500లు, నిరుద్యోగ యువతకు రూ.4వేల బృతి, రైతులకు, కౌలు రైతులకు రూ.15,000, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, రూ.2వేల నుండి రూ.4వేలకు పింఛన్లు ఇస్తామన్న హామీ మాయం.. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఇచ్చిన ఉద్యోగాల నోటిఫికేషన్లను భర్తీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టుగా చెప్పడం సిగ్గు చేటు.. ఆటో కార్మికులకు రూ.12,000ల సాయం గురించి మర్చి పోయిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి. లగచర్ల ఘటన, హైడ్రాతో పేదల ఇండ్లను కూల్చడం, హెచ్‌సీయూ భూములను తాకట్టు పెట్టేలా చెయ్యడం లాంటి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలను గురిచేసి రేవంత్ రెడ్డి సర్కారు కాలం వెళ్లదీస్తోంది. కానీ తెలంగాణ ప్రజలు చాలా విజ్ఞులు కాంగ్రెస్ ఆటలు తెలంగాణ ప్రజల ముందు సాగవు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెడతారు. అందుకే ఈ నెల 27న హనుమకొండ వేదికగా జరిగే పార్టీ రజతోత్సవ సభకు పది లక్షలమందితో సభ నిర్వహించి సత్తా చాటుకునేందుకు బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తోంది.

**వ్యాసకర్త...**
**వద్దిరాజు రవిచంద్ర,**
**ఎంపీ(రాజ్యసభ)**

# ఉన్మాదం దేశానికి ప్రమాదకరం

- ప్రజలను విస్మరిస్తే పతనం తప్పదు
- పేదల ఆయువు ఎర్ర జెండానే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- వరద నర్సింహారావు సహా సిపిఐలో వందలాది మంది చేరిక
- ఖమ్మంలో భారీ ప్రదర్శన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉన్మాదం దేశానికి ప్రమాదకరమని దేశ భవిష్యత్తుకు అది గొడ్డలి పెట్టుగా మారనుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు



కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఉన్మాదానికి, టెర్రరిజానికి మతం ప్రాధాన్యత కాదని అలజడి సృష్టించడం ప్రజలను హింసించడమే దాని లక్ష్యమని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ఖమ్మం -నగరానికి చెందిన వరద నర్సింహారావు సహా వందలాది మంది సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఖమ్మం ముస్తఫానగర్ సెంటర్ -నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభా స్థలి వరకు డప్పు, కోలాట దళాలు వందలాది మంది కార్యకర్తలతో ప్రదర్శన - నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ ఉన్మాదులకు - మతం లేదని గతంలో అనేక మంది ప్రముఖులను హతమార్చిన విషయంలోనూ ఇది రుజువైందన్నారు.



టెర్రరిజం విషయంలో -ఒక మతాన్ని బూసిగా చూపడం సరి కాదన్నారు. టెర్రరిస్టు దాడిని అంచన వేయడంలోనూ, అడ్డుకోవడంలోనూ వైఫల్యం చెందిన -తర్వాత దేశ ప్రజల ఆలోచనలను మళ్లించే రీతిలో మోడీ, అమిత్ లాంటి నేతలు ప్రకటనలు చేస్తున్నారని ఇది సరి కాదని -ఆయన స్పష్టం చేశారు. విభిన్న మతాల, కులాల, భాషల సమ్మిళితమైన భారతదేశంలో ఏకపక్ష విధానాలు దేశ విచ్చిన్నానికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. ఉన్మాద మూరు?ల చేష్టలను ఒక మతానికి, ప్రాంతానికి ముడి పెట్టడం సరికాదన్నారు. పెహల్గాం ఘటనలో ముస్లిం టెర్రరిస్టులు కాల్చి చంపితే అదే ఘటనలో గాయపడిన వారికి అనేక మందికి ముస్లింలు సేవలు అందించి ప్రాణాలు కాపాడరన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. ప్రజలను విస్మరించి పాలన చేస్తున్న మోడీ తన అనుకూలురైన సంస్థల అధిపతులకు మేలు చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల అవసరం ఈ దేశంలో పెరుగుతుందన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులు కమ్యూనిస్టుల అవసరాలను గుర్తిస్తున్నారని ఈ దేశ ప్రజలు కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించిన నాడు ప్రజా -వ్యతిరేకులకు గుణపాఠం తప్పదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని తిరిగి ప్రజల విశ్వాసం పొందాల్సిన అవసరం పాలకులకు ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పేదల పక్షాన పోరాడుతుందని ప్రజల సంక్షేమమే కమ్యూనిస్టుల -లక్ష్యమన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు.



కమ్యూనిస్టులకు మాత్రమే దేశ ప్రజలను చైతన్యపరిచే శక్తి ఉందని ప్రజలు చైతన్యవంతులైతే టెర్రరిజం - మూలాలు ఉండవని కూనంనేని తెలిపారు. నిరంతరం ప్రజల చైతన్యం కోసం, హక్కుల కోసం, సమస్యల పరిష్కారంకోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. రాజకీయాలు కలుషితం అవుతున్నాయని ఫిరాయింపు దారులు పెరిగి ప్రజల



-మనోభావాలను హేళన చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ద్రోహం చేసిన ఎవరిని వదిలేది లేదన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రజల పక్షాన పనిచేయడమే అతి గొప్ప అధికారమని ఆయన తెలిపారు. వరద నర్సింహారావు సహా వందలాది మందికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, వరద నర్సింహారావు తదితరులు ప్రసంగించగా ఈ సమావేశంలో రాష్ట్ర సమితి - సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు -నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, తాటి నిర్మల, బోడా వీరన్న, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాలరామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**భారీ ప్రదర్శన :**

సేపిఐ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో భారీ



ప్రదర్శన నిర్వహించారు. ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభాస్థలి వరకు భారీ బహిరంగ సభ జరిగింది. డప్పు, కళా నృత్యాలు, కోలాటం దళాలు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జెండా. ఊపి ర్యాలీని ప్రారంభించారు. అగ్రభాగాన సిపిఐ జిల్లా నాయకత్వం నడవగా పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రదర్శనలో పాల్గొన్నారు.

# హౌసింగ్ సొసైటీని సందర్శించిన టి.జి.జె.ఏ.సి రాష్ట్ర నాయకులు!







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శనివారం టి.జి.జె.ఏ.సి చైర్మన్ మారం జగదీశ్వర్ గారు మరియు టి.జి.జె.ఏ.సి సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఏదులాపురం హౌసింగ్ సొసైటీని సందర్శించి సొసైటీలో ఉన్న చర్చ్, రాములు వారి గుడి మరియు మసీదును సందర్శించారు. అనంతరం ఏలూరు శ్రీనివాసరావు గారు హౌసింగ్ సొసైటీలో భవిష్యత్ లో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులపై సమీక్షించి, అదేవిధంగా ప్రస్తుతం అక్కడ ఉన్న లోటుపాట్లను గుర్తించారు. గుర్తించిన సమస్యలను మారం జగదీశ్వర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా టీజీఈ జేఏసీ తరుపున ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. హౌసింగ్ సొసైటీ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను రూపొందించి, వాటిని దశలవారీగా కార్యాచరణలోకి తీసుకువచ్చి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారిరువురు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, రాష్ట్ర భాద్యులు జైపాల్, వైస్ ప్రెసిడెంట్ కరణ్ సింగ్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి కోణార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, హెచ్ డబ్ల్యూ ఓ  ఫోరమ్ అధ్యక్షులు రుక్మారావు, మధిర తాలూకా యూనిట్ అధ్యక్షులు గుర్రం శ్రీను మరియు కాలనీ వాసులు గంగవరపు బాలకృష్ణ, కోలా రాంబాబు, ఆంజనేయులు, మురళీ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్శిటి ప్రొఫెసర్ డా? అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రొఫెసర్ మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో కళాశాల సాధించిన ప్లేస్మెంట్స్ మరియు జాతీయ స్థాయిలో యస్.బి.ఐ.టి. కనబరచిన ప్రతిభను విని సంతోషించానని, భవిష్యత్తు తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. తదనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ. ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, విద్యార్థి ఎదుగుదలను ఇది నిర్ణయిస్తుందని తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ అటనామస్ హెూదా కలిగిన తమ కళాశాల విద్యార్థులకు అన్ని విధాల తోడుంటుందన్నారు. ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లి దండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధంచేసామని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నుండే కోడింగ్, ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వెల్లడించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమి, హనీవెల్, మాంగో డిబి, ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో తాము అవగాహానా ఒప్పందాలు కుదుర్చుకొని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేస్మెంట్లలో మహా నగరాలకు దీటుగా నిలిచామని వారు వివరించారు. కళాశాల వార్షికోత్సంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వారు ప్రదర్శించిన బ్రేక్, సోలో, క్లాసికల్ నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాఎం యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





